ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం19, మార్చి 2024

తొలి రోజు ప్రశాంతంగా పది పరీక్షలు..ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ జర్నీ

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట , మార్చి 18: పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. అయితే రాష్ట్ర వ్యాప్తంగా 10 వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులు అందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాభినందనలు తెలియజేశారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఐదు నిమిషాల అదనపు గ్రేస్ టైమ్ ఇచ్చారు. అంటే ఉదయం 9.35 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. విద్యార్థులు వీలైనంత త్వరగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

పది పరీక్షల విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. హాల్ టికెట్ చూపిస్తే ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లే అవకాశం కల్పించారు. దీంతో సోమవారం తొలి రోజు అంబర్ పేట, హియాత్ నరగ్ మండల పరుధుల్లో పదో తరగతి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది

హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం.. చల్లబడిన వాతావరణం

2

శక్తి వ్యాఖ్యలను ప్రధాని మోదీ వక్రీకరించారు : రాహుల్ గాంధీ

3

తెలంగాణలో బీజేపీకి ఎన్ని సీట్లు వస్తే అంత పవర్ నాకు వస్తుంది..!

- వారి సవాల్‌ను స్వీకరిస్తున్నా.. రాహుల్ 'శక్తి' వ్యాఖ్యలపై ప్రధాని ఫైర్..
- తెలంగాణను దోచుకున్నవారిని ఎవరినీ వదలమని వార్నింగ్...
- ఇది మోదీ గ్యారంటీ అంటూ జగిత్యాల సభలో కామెంట్

ఇయ్యాల్టి న్యూస్, జగిత్యాల, మార్చి 18: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాని మోదీ ఇటీవల మల్కాజ్ గిరి లో జరిగిన రోడ్ షో ఎన్నికల శంఖరావం పూరించిన విషయం తెలిసిందే. సౌత్ మిషన్ ఆపరేషన్ లో భాగంగా ఆయన తెలుగు రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్నారు. ఇప్పటికే పలు విడుతలుగా తెలంగాణ పర్యటించిన మోదీ తాజాగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో భాగమైన జగిత్యాల విజయ సంకల్పయాత్ర బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సభలో మోదీ మాట్లాడుతూ...తెలంగాణలో బీజేపీకి ఎన్ని సీట్లు వస్తే అంత పవర్ నాకు వస్తుందన్నారు. తెలంగాణలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించాం. తెలంగాణలో బీజేపీ అధికారంలో ఉంటే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది.బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు పసుపు రైతులను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం పసుపు రైతులకు ఎంతో మేలు చేసిందన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ పని అయిపోతుంది. పదేళ్లపాటు తెలంగాణను బీఆర్ఎస్ దోచుకుంది. తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆటలాడుతోంది. ఇప్పుడు తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మారుస్తోందని మోదీ అన్నారు.. బీఆర్ఎస్‌పై అవినీతి ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు ఆ ఫైళ్లను పక్కన పెడుతోందని, కాళేశ్వరం అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని విమర్శించారు మద్యం కుంభకోణంలోనూ బీఆర్ఎస్ కమీషన్లు తీసుకుందని, బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ దర్యాప్తు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ నాపై దుష్ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నాయని అన్నారు. తెలంగాణా డబ్బు ఢిల్లీలోని కుటుంబ పార్టీ నేతలకు చేరుతోంది. దేశంలో జరుగుతున్న అన్ని మోసాలకు కుటుంబ పార్టీలే కారణమని మోదీ అన్నారు. శివాజీ మైదాన్‌లో తన పోరాట పటిమకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఎన్నో మాటలు అన్నారు. శక్తిని నాశనం చేసేవారికి మరియు శక్తిని పూజించే వారికి మధ్య పోరాటం జరగబోతోంది. నాకు ప్రతి స్త్రీ శక్తి రూపంగా కనిపిస్తుందని, శక్తిని నాశనం చేయాలన్న రాహుల్ గాంధీ సవాలును నేను స్వీకరిస్తున్నాయని ప్రధాని అన్నారు. .చంద్రయాన్ విజయవంతం అయిన ప్రదేశానికి శివశక్తి అని పేరు కూడా పెట్టామని తెలిపారు. శక్తి ఆశీస్సులు ఎవరికి ఉన్నాయో జూన్ నాలుగో తేదీన తేలిపోనుందని, నేను భారతమాతకు పూజారిని' అని మోదీ వ్యాఖ్యానించారు. మే 13న తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టించబోతున్నారు. తెలంగాణ ప్రజలు వికాసిత్ భారత్‌కు ఓటు వేయబోతున్నారని అన్నారు. మల్కాజిగిరిలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తెలంగాణ ప్రజలు అబ్ కీ బార్ 400 పార్ అంటున్నారని తెలిపారు..దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని, భారతదేశం అభివృద్ధి చెందితే తెలంగాణ కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్‌పై ప్రజల ఆగ్రహం అసెంబ్లీ ఎన్నికల్లో బయటపడిందని, తెలంగాణను దోచుకున్న వారిని వదిలిపెట్టమని ఇది మోదీ గ్యారెంటీ అంటూ వెల్లడించారు.

తెలంగాణను దోచుకుంది చాలక ఢిల్లీ వెళ్లి స్కామ్ చేశారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, జగిత్యాల, మార్చి 18: జగిత్యాల వేదికగా నిర్వహించిన బీజేపీ విజయసంకల్ప సభలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణను దోచుకున్నది చాలదన్నట్లు మద్యం కుంభంకోణంతో తెలంగాణ పరువు తీశారని ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజం తలదించుకునేలా..కేసీఆర్ కుటుంబం వ్యవహరించిందంటూ మండిపడ్డారు. పదేళ్లు బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుందని.. కేసీఆర్ కుటుంబం భారీగా అవినీతికి పాల్పడిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని విమర్శించారు కిషన్‌రెడ్డి. వందరోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి.. మాట తప్పిందని మండిపడ్డారు. ఒకటో, రెండో గ్యారంటీలు అమలు చేసి.. మొత్తం చేశామని అబద్ధాలు చెప్పడం కాంగ్రెస్‌కే చెల్లుందని ఆరోపించారు కిషన్‌రెడ్డి. గ్యారంటీల కాంగ్రెస్ మోసం చేసిందంటూ విమర్శించారు. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకుసాగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు నుంచి.. రామమందిరం నిర్మాణం వరకు ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.

గవర్నర్ తమిళి సై రాజీనామా..
తెలంగాణను వదిలి వెళ్తున్నందుకు బాధగా ఉందని వ్యాఖ్య

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మార్చి 18: గవర్నర్ పదవికి తమిళి సై రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నేను ఎప్పటికీ మీ సోదరినేనని... తెలంగాణను వదిలి వెళుతున్నందుకు చాలా బాధగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలను ఎన్నటికీ మరువ'నని తమిళిసై సౌందరరాజన్ అన్నారు. తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన అంశంపై ఆమె తాజాగా స్పందించారు. తాను ప్రజాసేవ కోసం తిరిగి వెళుతున్నానన్నారు. తనపై చూపిన ప్రేమాభిమానాలకు తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం ఆమె శంషాబాద్ విమానాశ్రయం నుంచి చెన్నైకి బయలుదేరారు. లోక్ సభ ఎన్నికలలో ఆమె బీజేపీ తరపున తమిళనాడులో బరిలోకి దిగనున్నారని తెలుస్తోంది. గవర్నర్ పదవి చేపట్టకముందు ఆమె తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్నారు. 2019 సెప్టెంబర్ నుంచి తెలంగాణ గవర్నర్‌గా ఉన్నారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆమె ఈ రెండింటికి సోమవారం రాజీనామా చేశారు.

సోనియాగాంధీతో సీఎం రేవంత్ భేటీ.. కీలక అంశాలపై చర్చ
తెలంగాణలో 13 స్థానాలకు ఇయ్యాల అభ్యర్థులను ప్రకటించనున్న కాంగ్రెస్ హైకమాండ్

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, మార్చి 18: ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సోమవారం కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని కలిశారు. ఎన్నికల తేదీలు ప్రకటించిన నేపథ్యంలో వీరి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. 100 రోజుల పాలన, గ్యారంటీల అమలుపై రేవంత్ వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ బలోపేతం, నేతల చేరికలపైనా సోనియాగాంధీతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారని సమాచారం. లోక్ సభ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారాలపై అధిష్టానంతో సీఎం రేవంత్ చర్చలు జరుపుతున్నారు.

ఇయ్యాల మంగళవారవ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, సీఈసీ సమావేశాల్లో పాల్గొననున్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో 13 స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయనుంది కాంగ్రెస్ హైకమాండ్. మొదటి లిస్టులో మహబూబ్ నగర్, మహబూబాబాద్, జహీరాబాద్, నల్గొండ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది కాంగ్రెస్. లోక్ సభ అభ్యర్థుల ఎంపికపైన మంగళవారం కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ సమావేశం జరగబోతోంది. అలాగే మ్యానిఫెస్టో డ్రాఫ్ట్ కు సంబంధించిన ఫైనలైజేషన్ పై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానుంది. ఈ రెండు సమావేశాల్లోనూ రేవంత్ రెడ్డి పాల్గొనబోతున్నారు. ఇప్పటివరకు 4 లోక్ సభ స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది కాంగ్రెస్. ఇంకా 13 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన పెండింగ్ లో ఉంది. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్ సహా పెద్దపల్లి, భువనగిరి, చేవెళ్ల, నాగర్ కర్నూల్, మల్కాజిగిరి, మెదక్, నిజామాబాద్ స్థానాలకు సంబంధించి అభ్యర్థుల జాబితా పెండింగ్ లో ఉంది.

గోల్నాక డివిజన్ లోని పలు నాలాల్లో సోమవారం పూడిగతీత పనులను లోకల్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. పూర్తి స్థాయిలో చెత్త వ్యర్థాలను తొలగించాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మార్చి 18

మీరు ప్రయాణించే బస్సు ఎక్కడుందో తెలుసుకోండి ఇలా..!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , మార్చి 18: వంద ప్రయాణించాల్సిన బస్సు సమాచారం తెలిపే గమ్యం యాప్‌ను టీఎస్ఆర్‌టీసీ ఏడాది క్రితం అందుబాటులోకి తెచ్చింది. కానీ, ఈ యాప్ కేవలం ఎయిర్‌పోర్టుకు వెళ్లే ఎలక్ట్రిక్ బస్సులకు మాత్రమే పరిమితమైంది. మిగతా వాటిలో దీని జాడ లేదు. మొదట దూరప్రాంతాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులకు గమ్యం యాప్ అనుసంధానించారు. ఆ తర్వాత నగరంలో తిరిగే అన్ని బస్సులకు అమర్చాలని ప్రయత్నించారు. ఇక కొత్త బస్సులు సమకూరితే వాటిలో వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ (వీటీఎస్) అర్చాలని నిర్ణయించారు. మొత్తం 500 ఎలక్ట్రిక్ బస్సులు ఆగస్టు నాటికి రానున్నాయి. పాత మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల స్థానంలో వీటిని తీసుకువస్తున్నట్లు టీఎస్ఆర్‌టీసీ అధికారులు చెబుతున్నారు. దీనిలో భాగంగా ప్రారంభించిన 22 బస్సుల్లో గమ్యం యాప్‌ను అనుసంధానం చేశారు. ఓవైపు అద్దెకు ఎలక్ట్రిక్ బస్సులు తీసుకుంటుండగానే టీఎస్ ఆర్టీసీ సొంతంగా 565 డీజిల్ బస్సులు సయకూర్చుకుంటోంది. ఈ సంవత్సరం మొత్తం 1,100 కొత్త బస్సులు రానున్నాయి. వీటి అన్నింటిలోనూ గమ్యం యాప్ అందుబాటులో ఉంటుంది. ఇలా బస్సులను ఈ యాప్‌ను అనుసంధానం చేసి ప్రయాణికులకు బస్సుల జాడ తెలిసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని టీఎస్ఆర్‌టీసీ అధికారులు పేర్కొన్నారు.

దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలి
స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మార్చి 18: బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఖైరాతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై వేటు వేయాలని గులాబీ పార్టీ నేతలు సభాపతి గడ్డం ప్రసాద్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కోరగా స్పీకర్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి తదితరులు తెలిపారు.సీఎం రేవంత్? రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలో చేరితే రాళ్లతో కొట్టాలన్న విషయం వారు గుర్తు చేశారు. "పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు నిర్ణయం మూడు నెలల్లో తీసుకోవాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని, మూడు నెలల్లో దానం నాగేందర్?పై అనర్హత వేటు పడుతుందని వారు తెలిపారు. కాగా.... బీఆర్?ఎస్?కు చెందిన ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే.

బీఆర్ఎస్‌లో మిగిలేది 2బీహెచ్ కే.... వైరల్‌గా టీ కాంగ్రెస్ ట్వీట్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మార్చి 18: బీఆర్ఎస్ లో పార్టీలో మిగిలేది 2 బీహెచ్ కే అంటూ టీ కాంగ్రెస్ ట్వీట్ చేసింది. 2 బీఆబావు, బేటా, హెచ్‌హరీశ్ రావు, కే కవిత అంటూ ట్విట్టర్ వేదికగా పేర్కొంది. ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీని వీడిన విషయం తెలిసిందే. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలవటం, అధికారం కోల్పోవడం తో నాయకులు కాంగ్రెస్, బీజేపీల్లో చేరుతున్నారు. నేను గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అయిపోతుందని ఇటీవలే రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించగా అంతలోనే బీఆర్ఎస్ కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరి బాటలోనే మరికొంత మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం పార్టీ మారబోతున్నారని, దీంతో రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారబోతున్నదని అనే ప్రచారం వేళ ఈ ట్వీట్ ఆసక్తిగా మారింది. కాగా వంద రోజులు పూర్తిగా పాలనకే టైమ్ కేటాయించామని కానీ తమ ప్రభుత్వాన్ని పడగొడతామంటూ ప్రతిరోజు బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆ కుట్రలని తిప్పి కొట్టడంలో నా రాజకీయం చూపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి కొనసాగింపుగా టీ కాంగ్రెస్ చేసిన ట్వీట్ పై ఆసక్తి నెలకొంది.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

సుప్రీంకోర్టులో కంటెంప్ట్ అఫిడవిట్ దాఖలు చేసిన కవిత భర్త

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, మార్చి 18: ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో శుక్రవారం అరెస్ట్ అయి ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కవిత తరపున ఆమె భర్త అనిల్ నేడు సుప్రీంకోర్టులో కంటెప్ట్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నెల 19న కవిత కేసు విచారణకు రానుండగా అంతలోనే ఈడీ ఆమెను అరెస్ట్ చేసిందని, సుప్రీంకోర్టు గతంలో జారీచేసిన ఉత్తర్వులకు అది విరుద్ధమని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిగే అవకాశం ఉంది. తమ కస్టడీలో ఉన్న కవితను ఆదివారం విచారించిన ఈడీ అధికారులు సోమవారం కూడా విచారించారు. పూర్తి విచారణను అధికారులు వీడియో రికార్డు చేశారు. అధికారులు అడిగిన ప్రశ్నల్లో కొన్నింటికి సమాధానం చెప్పిన కవిత.. మరికొన్ని ప్రశ్నలకు మౌనంగా ఉండిపోయారని సమాచారం. ఆదివారం విచారణ అనంతరం సోదరుడు కేటీఆర్, భర్త అనిల్, న్యాయవాది మోహిత్‌రావు తదితరులు కవితను కలిశారు.

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ప్రెస్ నోట్... విడుదల చేసిన ఈడీ

కవిత బంధువులు తమకు ఆటంకం కలిగించారని ఆరోపణ

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, మార్చి 18: దేశంలో సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోమవారం ప్రెస్ నోట్ విడుదల చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఇప్పటివరకు దేశంలో 245 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్టు ఈడీ తన ప్రెస్ నోట్ లో వెల్లడించింది. ఢిల్లీ, హైదరాబాద్, ముంబయి, చెన్నైలో సోదాలు చేపట్టామని... ఈ కేసులో మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, విజయ్ నాయర్, కవిత సహా ఇప్పటివరకు 15 మందిని అరెస్ట్ చేశామని వివరించింది. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో రూ.128.79 కోట్ల నగదు సీజ్ చేశామని తెలిపింది. హైదరాబాదులోని కవిత నివాసంలో ఈ నెల 15న సోదాలు జరిపామని, సోదాల సమయంలో కవిత బంధువులు ఆటంకం కలిగించారని ఈడీ పేర్కొంది. ఆప్ నేతలతో కలిసి కవిత అక్రమాలకు

పాల్పడినట్టు దర్యాప్తులో తేలిందని స్పష్టం చేసింది.

27 నుంచి జగన్ బస్సు యాత్ర.. ప్రజల మధ్య ఉంటూ.. ప్రజల మధ్యే నిద్ర!

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, మార్చి 18: ఏపీలో మే 13న అసెంబ్లీ, లోక్ సభకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలు విజయమే లక్ష్యంగా ప్రచారపర్వంలో దూసుకుపోతున్నాయి. వైసీపీ అధినేత, సీఎం జగన్ కూడా సిద్ధం సభలతో ప్రచారాన్ని ప్రారంభించారు. జగన్ రానున్న రోజుల్లో ప్రచారాన్ని హోరెత్తించనున్నారు. వైనాట్ 175 అనే సింగిల్ టార్గెట్ తో జగన్ ప్రజల్లోకి వెళ్తున్నారు. 'మేమంతా సిద్ధం' పేరుతో జగన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించబోతున్నారు. వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మాట్లాడుతూ... మేమంతా సిద్ధం పేరుతో జగన్ ప్రజల్లోకి వెళ్లబోతున్నారని చెప్పారు. ఈ నెల 27 నుంచి జగన్ బస్సు యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. సిద్ధం సభలు జరిగిన నాలుగు ప్రాంతాలు మినహా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో సభలు జరుగుతాయని చెప్పారు. ప్రతి రోజు జగన్

ప్రజల్లోనే ఉంటారు... రాత్రి కూడా ప్రజల మధ్యే నిద్రిస్తారని తెలిపారు. ప్రజల మనసుల్లో ఏముందో తెలుసుకునే ప్రయత్నం జగన్ చేస్తారని చెప్పారు. మంగళవారం పూర్తి షెడ్యూల్ వెల్లడిస్తామని తెలిపారు.

జితేందర్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లడంపై రఘునందన్ రావు స్పందన

కుమారుడికి సీటు ఇస్తే సిద్ధాంతం ఉంటుంది • సీటు ఇవ్వకపోతే ఉండదా? అని నిలదీత

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మార్చి 18: మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లడంపై బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు స్పందించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... సమీకరణాల మేరకు కొంతమంది పార్టీలు మారుతున్నారని చెప్పారు. అసలు సిద్ధాంతం గురించి మాట్లాడే అర్హత జితేందర్ రెడ్డికి ఉందా? అని ప్రశ్నించారు. తన కుమారుడికి సీటు ఇస్తే సిద్ధాంతం ఉంటుంది... సీటు ఇవ్వకపోతే ఉండదా? అని ప్రశ్నించారు. జితేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి కంపెనీల బాగోతాలు బయటపెడతామని హెచ్చరించారు. వీరిద్దరు పార్టీ మారడం వెనుక ఆర్థిక లబ్ధి ఉందని ఆరోపించారు. పార్టీ మారడం వెనుక వందల కోట్లు చేతులు మారుతున్నాయని తీవ్ర ఆరోపణలు

చేశారు. అ డబ్బుతో కాంగ్రెస్ అభ్యర్థులకు ఫండింగ్ ఇవ్వబోతున్నారని ఆరోపించారు. ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి లాభం చేకూర్చేందుకు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు? అని ప్రశ్నించారు. తమకు అన్నీ తెలుసునని... తమ వద్ద అంత సమాచారం ఉందన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చబోం...

పడిపోతే కాపాడలేం: బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మార్చి 18: లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో కచ్చితంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు మార్గం సుగమమవుతుందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ పడగొట్టబోదని... అదే సమయంలో ప్రభుత్వం పడిపోతుంటే తాము కాపాడలేమన్నారు. తమ ప్రభుత్వాన్ని పడగొడతామని బీజేపీ నేతలు అంటున్నారని రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారు. ఈ వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సోమవారం కౌంటర్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి గేట్లు తెరిచామని చెబుతున్నారని... కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆ గేట్ల నుంచి బయటకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని హెచ్చరించారు. లోక్ సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు దేశంలో ఎక్కడా

లేని కాంగ్రెస్ పార్టీ మనకు తెలంగాణలో అవసరమా? అని ప్రశ్నించారు. రేపు దేశమంతా కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయమన్నారు. రాహుల్ గాంధీ రాజకీయంగా విఫలమైన నాయకుడన్నారు. ప్రధాని మోదీకి సరితూగే వ్యక్తి ప్రతిపక్షంలో లేరన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో కచ్చితంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు మార్గం సుగమమవుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. అందుకే ప్రజలంతా లోక్ సభ ఎన్నికల్లో బీజేపీతో కలిసి రావాలని కోరారు. కుటుంబ పాలన, వంశపారంపర్య పాలన, కుల పాలన, అవినీతి పాలనకు తెరదీయాలంటే బీజేపీ రావాలన్నారు.

కొరిశపాడు హైవేపై వాయుసేన విమానాలతో ల్యాండింగ్ ట్రయల్స్

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, మార్చి 18: విపత్తులు సంభవించినప్పుడు, యుద్ధ సమయాల్లో అత్యవసర రవాణా కోసం దేశంలో కొన్నిచోట్ల జాతీయ రహదారులపై రన్ వేలు నిర్మించిన సంగతి తెలిసిందే. ఏపీలో బాపట్ల జిల్లా కొరిశపాడు, ప్రకాశం జిల్లా సింగరాయకొండ వద్ద ఎన్ హెచ్-16పై ఇలాంటి ఎమర్జెన్సీ రన్ వేలు నిర్మించారు. ఈ నేపథ్యంలో, నేడు అధికారులు కొరిశపాడు వద్ద సోమవారం జాతీయ రహదారిపై ఫ్లయిట్ ల్యాండింగ్ ట్రయల్స్ నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ లో సుఖోయ్-30, హాక్ యుద్ధ విమానాలు, ఏఎన్-32 రవాణా విమానం, రెండు హెలికాప్టర్లు పాల్గొన్నాయి. వాయుసేన విమానాలు రన్ వే పై ఐదు మీటర్ల ఎత్తు వరకు వచ్చి మళ్లీ గాల్లోకి

లేచాయి. ఇలా పలుమార్లు విన్యాసాలు చేపట్టారు. యుద్ధ విమానాల రొదతో పరిసర గ్రామాల్లో సందడి నెలకొంది. ఎప్పుడూ చూడని యుద్ధ విమానాలు తమ ప్రాంతంలో చక్కర్లు కొట్టడం పట్ల కొరిశపాడు, సమీప గ్రామాల ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

మల్లారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన విద్యార్థులు.. యూనివర్శిటీలో ఉద్రిక్తత

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మార్చి 18: హైదరాబాద్ లోని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. యూనివర్శిటీలో చదువుతున్న విద్యార్థులు ధర్నా చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే... పరీక్షల్లో ఒకటి, రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన సుమారు 60 మంది విద్యార్థులను డిటైన్ చేశారు. దీంతో, వీరంతా ధర్మాకు దిగారు. మాజీ మంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నారు. విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు, విద్యార్థులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. మరోవైపు యూనివర్శిటీలో ధర్నా చేస్తున్న విద్యార్థులకు

కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు మద్దతుగా నిలిచారు.

బీఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్పీ.. గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మార్చి 18: విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గులాబీ గూటికి చేరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఆర్ఎస్పీ కారెక్కారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆర్ఎస్పీతో పాటు బీఎస్పీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మద్దతుదారులు, అభిమానులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు,

బాల్క సుమన్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తాటికొండ రాజయ్య

కాంగ్రెస్‌లో చేరేందుకు మాజీ ఎమ్మెల్యే విశ్వ ప్రయత్నం

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, మార్చి 18: ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్న తాటికొండ.. కాంగ్రెస్ ఇంకా అభ్యర్థిని ప్రకటించని వరంగల్ పార్లమెంట్ స్థానంనుంచి టికెట్ ఆశిస్తున్నట్లు వార్తలు వస్తున్న క్రమంలో.. సీఎం రేవంత్ రెడ్డితో తాటికొండ రాజయ్య భేటీ ఆసక్తికరంగా మారింది. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చింది.. మే 13న ఎన్నికలు జరుగనున్నాయి. అన్ని పార్టీలు గెలుపే లక్ష్యంగా వ్యూహరచన చేస్తున్నాయి. ఉమ్మడివరంగల్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలుండగా.. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి అన్ని పార్టీలు తమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించాయి. వరంగల్ పార్లమెంట్ స్థానంలో మాత్రం ఒక్క బీఆర్?ఎస్ తప్పా కాంగ్రెస్, బీజేపీ ఇంకా క్యాండిడేట్లను ప్రకటించలేదు. దీంతో ఆశావహులు ఆ రెండు పార్టీల చుట్టు

తిరుగుతున్నారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ మైలేజీ బాగా పెరిగిపోయింది. దీంతో చాలామంది ఆ పార్టీనుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కాంగ్రెస్ టికెట్ దక్కించుకునేందుకు ఆ పార్టీ పెద్దల చుట్టూ తిరుగుతున్నారు. ముఖ్యంగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వరంగల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో దిగేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే గత కొద్ది రోజులుగా ఢిల్లీలో ఉంటూ.. పార్టీ పెద్దలను ఆశీర్వాదం పొందే పనిలో ఉన్నారు. ....

హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం.. చల్లబడిన వాతావరణం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మార్చి 18: హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సోమవారం సాయంత్రం వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. వర్షం నేపథ్యంలో హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఇటీవల ఎండలు దంచికొడుతున్నాయి. మార్చికి ముందే ఎండలో తీవ్రరూపం దాల్చడంతో జనం వేడి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయ్యారు. తాజాగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. రాగల మూడురోజుల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు,

ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సాధారణంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని.. పలుచోట్ల తేలికపాటి జల్లులు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. గరిష్ఠంగా 34 డిగ్రీలు, కనిష్ఠంగా 22 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని చెప్పింది. దక్షిణ దిశ నుంచి ఉపరితల గాలులు వీచే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం వివరించింది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, మార్చి 18: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 105 పాయింట్లు లాభపడి 72,748కి పెరిగింది. నిఫ్టీ 32 పాయింట్లు పుంజుకుని 22,055 వద్ద స్థిరపడింది. వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ కీలక నిర్ణయం తీసుకోనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు జాగ్రత్తగా వ్యవహరించారు. అమెరికా డాలరుతో పోలిస్తే మన రూపాయి మారకం విలువ రు. 82.90 గా ఉంది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్: టాటా స్టీల్ (5.69%), మహీంద్రా అండ్ మహీంద్రా (3.05%), జేఎస్ డబ్ల్యూ (2.98%), టాటా మోటార్స్ (2.75%), సన్ ఫార్మా (1.47%). టాప్ లూజర్స్: ఇన్ఫోసిస్ (-1.99%), టీసీఎస్ (-1.72%), టైటాన్ (-1.43%), విప్రో (-1.25%), హిందుస్థాన్ యూనిలీవర్ (-1.20%).

మియాపూర్ చెడ్డీగ్యాంగ్ చోరీపై కీలక అప్‌డేట్..

ముమ్మర గాలింపు చేపట్టిన ఖాకీలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మార్చి 18: హైదరాబాద్ నగరంలోని మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో చెడ్డీ గ్యాంగ్ శనివారం (మార్చి 16) రాత్రి చోరీకి పాల్పడిన సంగతి తెలిసిందే. బ్లాక్ చెడ్డీలు ధరించి మారణాయుధాలతో స్కూల్‌లో ప్రవేశించిన అగంతకులు పాఠశాల కార్యాలయంలోని కౌంటర్‌లో ఉన్న రూ.7.85 లక్షల నగదును దోచుకెళ్లారు. చోరికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో నగర వాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో మియపూర్ సీఐ దుర్గ రామ లింగ ప్రసాద్ మీడియా సమావేశంలో చెడ్డి గ్యాంగ్ అప్డేట్‌కు సంబంధించి కీలక సూచనలు చేశారు. సీఐ దుర్గ రామ లింగ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ నెల 16న ఓ స్కూల్‌లో అర్ధరాత్రి చోరీ జరిగిందని ఫిర్యాదు వచ్చింది. వారి వేషధారణ అంతా చెడ్డి గ్యాంగ్‌లా ఉన్నారు. స్కూల్ లోని కౌంటర్‌లోకి చొరబడి రూ.7 లక్షల 85 వేల నగదును దోచుకెళ్లారు. దొంగతనం దృశ్యాలు

స్కూల్‌లో ఉన్న సీసీ కెమెరా లో రికార్డ్ అయ్యాయి. ఒంటిమీద బట్టలు లేకుండా చెడ్డీలతో దొంగలు వచ్చారు. మొత్తం ముగ్గురు దొంగలు చోరీకి పాల్పడ్డారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించాం. స్కూలు యాజమాన్యం లో పనిచేసే వ్యక్తుల ప్రమేయం ఏమైనా ఉందా? అని కోణంలో కూడా విచారణ చేస్తున్నాం. నిందితుల కోసం మూడు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నాం. గతంలో కూడా చెడ్డీ గ్యాంగ్ ఈ ప్రాంతంలో చోరీలకు పాల్పడ్డారు. రానున్న రోజుల్లో సెలవులు కూడా ఉండడంతో మియాపూర్ ప్రాంత వాసులు మరింత అప్రమత్తంగా ఉండాలంటూ' సీఐ పేర్కొన్నారు. తమ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలన ఆయన సూచించారు.

మ్యూజిక్ కచేరీలో వింత సంఘటన..!

క్యూఆర్ కోడ్ ఉన్న టీ షర్ట్‌తో వచ్చిన యువకుడి హంగామా..కారణం తెలిస్తే షాకే...?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మార్చి 18: సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టులు వైరల్ అవుతుంటాయి. ఇప్పుడు ప్రముఖ బ్రిటిష్ గాయకుడు, ప్రదర్శనకారుడు ఈడీ షీరన్ సంగీత కచేరీకి హాజరైన బాలుడి ఫోటో వైరల్ అవుతోంది. ఈ కచేరీ మార్చి 16న ముంబైలో జరిగింది. ఈడీ షీరన్‌కి భారతదేశంలో కూడా పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు. ముంబైలో జరిగిన కచేరీకి వేలాది మంది హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఆ రోజు మ్యూజిక్ నైట్‌కి హాజరైన ఒక వ్యక్తి ఫోటో ఎక్కువగా వైరల్ అవుతోంది. దీనికి కారణం అతని టీ-షర్ట్. ఈ వైరల్ ఫోటోలను ఒక వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ %ఽ% లో షేర్ చేశాడు.

ఇందులో కనిపిస్తున్న బాలుడు తెల్లటి టీ షర్ట్ ధరించి ఉన్నాడు. ఈ టీ-షర్ట్ ప్రత్యేకత ఏమిటంటే, వెనుక భాగంలో స్కాన్ చేయగలిగే క్యూఆర్ కోడ్ ఉంది. దీంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీ-షర్టు పైన 'ఫర్ సింగిల్ పీపుల్ ఓన్లీ' అని పెద్ద అక్షరాలతో రాసి ఉంది. శ్వేతా కుక్రేజా అనే యూజర్ ఈ పోస్ట్‌ను %ఽ% లో షేర్ చేస్తూ.. దానికి క్యాప్షన్ కూడా ఇచ్చారు. ఈ క్యూఆర్ కోడ్ టిండర్ ప్రొఫైల్ కోసం అని రాశారు. సదరు యువకుడు 22 ఏళ్ల హార్డిక్‌గా గుర్తించారు. అతను తన ప్రొఫైల్‌ను తన అభిమానులు యాక్సెస్ చేయడానికి ఈ ట్రిక్‌ను వాడాడని అన్నారు. క్యూఆర్ కోడ్ రహస్యాన్ని వెల్లడిస్తూ శ్వేత పోస్ట్ చేసిన గంటల్లోనే 239,000 వ్యూస్, వేల సంఖ్యలో కామెంట్లు వచ్చాయి. అతని క్రియేటివిటీని అభినందిస్తున్నారు. పోస్ట్‌ను లైక్ చేస్తూ, పెద్ద సంఖ్యలో కామెంట్లు కూడా చేశారు.

అండర్ వాటర్ మెట్రో.. క్యూ కట్టిన ప్రయాణికులు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మార్చి 18: దేశంలోనే మొట్టమొదటి నదీ గర్భ మెట్రో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో నిర్మించిన ఈ నదీగర్భ మెట్రోను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే ప్రారంభించారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మెట్రో కార్యకలాపాలు పబ్లిక్‌కు అందుబాటులోకి వచ్చాయి. శుక్రవారం ఉదయం నుంచి మెట్రో రైడ్‌కు ప్రయాణికులను అనుమతిస్తున్నారు. దీంతో దేశంలోనే మొట్టమొదటి నదీగర్భ మెట్రోలో ప్రయాణించేందుకు స్థానికులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ మేరకు మెట్రో స్టేషన్‌కు పోటెత్తారు. పెద్దసంఖ్యలో ప్రయాణికులు హౌరా మైదాన్ స్టేషన్‌కు చేరుకున్నారు. దీంతో అక్కడ రద్దీ నెలకొంది. టికెట్ కౌంటర్ల వద్ద భారీ క్యూలైన్లు దర్శనమిచ్చాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలను కోల్‌కతా మెట్రో రైలు అధికారులు సోషల్ మీడియాలో పోస్టు

చేశారు. మరోవైపు ప్రయాణికులు ఈ అండర్ వాటర్ మెట్రోలో ప్రయాణించి థ్రిల్‌ను ఫీల్ అవుతున్నారు. అంతేకాకడా సెల్ఫీలు, ఫొటోలతో సందడి చేస్తున్నారు. 'వందే భారత్..', 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేస్తూ రైలు ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ మేరకు దేశంలోనే మొదటి నదీగర్భ మెట్రోలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకుంటున్నారు. ఈ మెట్రోను అందుబాటులోకి తెచ్చినందుకు ముందుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ రైల్లో ప్రయాణించేందుకు ఎంతో ఉత్సాహంగా ఉన్నామని, అయితే టికెట్లు పొందడానికే కాస్త సమయం పడుతోందంటూ ప్రయాణికులు చెబుతున్నారు.

మూడు బాలిస్టిక్ మిస్సైళ్లను పరీక్షించిన ఉత్తర కొరియా

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మార్చి 18: నార్త్ కొరియా సోమవారం పలు షార్ట్ రేంజ్ బాలిస్టిక్ మిస్సైళ్ల ను పరీక్షించింది. తూర్పు సముద్రంలోకి వాటిని విడుదల చేసింది. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్.. దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న సమయంలో.. ఉత్తర కొరియా ఈ క్షిపణులను పరీక్షించినట్లు తెలుస్తోంది. రెండు నెలల తర్వాత తొలిసారి ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది. ఉదయం 7.44 నిమిషాల నుంచి 8.22 నిమిషాల మధ్య ఫైరింగ్ జరిగినట్లు సౌత్ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ తెలిపారు. ఆ మిస్సైల్స్ సుమారు 300 కిలోమీటర్ల దూరం ప్రయాణించాయి. ఆ తర్వాత అవి తూర్పు సముద్రం(సీ ఆఫ్ జపాన్)లో ల్యాండ్ అయ్యాయి. ఉత్తర కొరియా కనీసం మూడు క్షిపణులను ప్రయోగించి ఉంటుందని భావిస్తున్నారు. కేఎన్-24 మిస్సైల్స్ తరహాలో అవి ప్రయాణించినట్లు అంచనా

వేస్తున్నారు. కేఎన్-24.. సాలిడ్ ఫ్యూయల్ బాలిస్టిక్ మిస్సైల్. అది సుమారు 410 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. ఆ మిస్సైల్ దాదాపు 500 కేజీల బరువున్న పేలోడ్‌ను మోసుకెళ్లగలదు. ఉత్తర కొరియా నిర్వహించిన మిస్సైల్ పరీక్షలను జపాన్ ప్రధాని కిషిద ఖండించారు.

అఫ్గాన్‌పై అర్ధరాత్రి పాక్ వైమానిక దాడులు..

8 మంది దుర్మరణం, పలు నివాసాలు ధ్వంసం

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మార్చి 18: అఫ్గానిస్థాన్‌పై అర్ధరాత్రి పాకిస్థాన్ సైన్యం వైమానిక దాడులకు పాల్పడింది. అఫ్గానిస్థాన్‌లోని పక్తికా ప్రావిన్స్‌లోగల బర్మాల్ జిల్లాలో, ఖోస్ట్ ప్రావిన్స్‌లోగల సెపెరా జిల్లాలోని అఫ్గాన్ దుబాయ్ ఏరియాలో ఈ వైమానిక దాడులు జరిగాయి. సాధారణ పౌర నివాసాలే లక్ష్యంగా పాకిస్థాన్ ఈ వైమానిక దాడులకు పాల్పడింది. తాలిబన్‌ల ఏలుబడిలో ఉన్న అఫ్గానిస్థాన్ అధికార ప్రతినిధి జబివుల్లా ముజాహిద్ ఈ విషయాన్ని వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దాడుల్లో పక్తికా ప్రావిన్స్‌లోని ఆరుగురు దుర్మరణం పాలయ్యారని, వారిలో ముగ్గురు చిన్నారులు, ముగ్గురు మహిళలు ఉన్నారని ముజాహిద్ తెలిపారు. అదేవిధంగా ఖోస్ట్ ప్రావిన్స్‌లో పాకిస్థాన్ వైమానిక దాడులతో కుప్పకూలిన భవన శిథిలాల కింద చిక్కుకుని మరో ఇద్దరు మహిళలు మరణించారని చెప్పారు. కాగా ఈ దాడులను ఇస్లామిక్ ఎమిరేట్స్

ఆఫ్ అఫ్గానిస్థాన్ తీవ్రంగా ఖండించింది. అర్ధరాత్రి 3 గంటల సమయంలో ఈ వైమానిక దాడులు జరిగాయి.

సెక్స్‌లో పీక్స్ చేరాలనుకున్నాడు..

వయాగ్రాకు బదులు అది వాడాడు.. సీన్ కట్ చేస్తే.!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మార్చి 18: వైవాహిక జీవితంలో ఓ భాగం శృంగారం. ప్రతీ ఒక్కరూ కూడా శృంగారంలో పీక్స్‌కు చేరాలని తహతహలాడుతుంటారు. కానీ ఈ మధ్యకాలంలో చాలామంది కృత్రిమ పద్ధతుల్లో శృంగారాన్ని ఆస్వాదించేందుకు వయాగ్రాను ఉపయోగిస్తున్నారు. అంతేకాకుండా కొంతమంది తమ కామ కోరికలను కట్టడి చేయలేక పిచ్చిపిచ్చి చేష్టలు చేస్తున్నారు. ఒకరు తమ మూత్రనాళంలోకి రాడ్‌ను జొప్పించుకుంటే.. మరొకరు బ్రష్‌ని.. ఇంకొకరు టీవీ రిమోట్‌ను.. ఇలా ఎన్నో సంఘటనలను మనం తరచూ చూస్తూనే ఉంటాం. ఇక ఇప్పుడు దానికి మించిన ఘటన ఒకటి తాజాగా ఆస్ట్రేలియాలో చోటు చేసుకుంది. చేసింది యువకుడో.. లేక మధ్యవయస్కుడో కాదో.. ఓ వృద్ధుడు.! ఓ 73 ఏళ్ల వ్యక్తి తన మితిమీరిన కామకోరికలను కట్టడి చేయలేక.. ఏకంగా ఏం చేశాడో తెలిస్తే.. షాక్ కావాల్సిందే... వివరాల్లోకి వెళ్తే.. 73 ఏళ్ల ఆస్ట్రేలియన్ వ్యక్తి లైంగిక సంతృప్తిని పొందేందుకు తన పురుషాంగంలోకి ఏకంగా మూడు బటన్-స్టైల్ బ్యాటరీలను



జొప్పించుకున్నాడు. కట్ చేస్తే..! అవి ప్రైవేట్ పార్టులోకి ఇరుక్కుపోవడంతో చేసేదేమీలేక ఆస్పత్రిలో చేరాడు. యూరాలజీ కేస్ రిపోర్ట్స్‌లో ప్రచురించిన కథనం ప్రకారం.. పేరు తెలియని ఓ 73 ఏళ్ల ఆస్ట్రేలియన్ వ్యక్తి తన మూత్రనాళంలోకి బ్యాటరీలను నెట్టడం ద్వారా లైంగిక సంతృప్తిని పొందాలనుకున్నాడు. వాటిని తీసే క్రమంలో అవి బయటకు రాకపోగా.. మరింతగా ఇరుక్కుపోవడంతో సదరు బాధితుడు నొప్పితో విలవిలలాడిపోయాడు. చివరికి చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరాడు. యూరేత్రల్ నెక్రోసిస్‌తో నమోదైన ఫస్ట్ కేసు ఇదని.. డాక్టర్లు తమ అధ్యయనంలో పేర్కొన్నారు. పురుషనాళంలోకి బ్యాటరీలు జొప్పించిన 24 గంటల తర్వాత చికిత్స నిమిత్తం ఆసుపత్రిలోకి చేరాడు సదరు బాధితుడు. విపరీతమైన పురుషాంగం నొప్పి, తీవ్రమైన పారాఫిమోసిస్, స్ట్రెయినింగ్‌తో సహా అబ్ట్రక్టివ్ యూరినరీ లాంటి లక్షణాలతో హాస్పిటల్‌లో చేరిన అతడ్ని.. త్వరతగిన ఆపరేట్ చేశారు డాక్టర్లు. కేవలం రెండు గంటల్లోనే ఆ బ్యాటరీలు తుప్పు పట్టి.. దాని ద్వారా శరీర కణజాలం దెబ్బతింటుందని భావించిన డాక్టర్లు అతి కష్టం మీద ఆ బ్యాటరీలను తొలగించారు. ఇదంతా జరిగిన తర్వాత కూడా సదరు బాధితుడు మళ్లీ 10 రోజుల తర్వాత వాపు, ఉత్సర్గ లాంటి లక్షణాలతో తిరిగి ఆస్పత్రికి వచ్చాడు. వెంటనే వైద్యులు అతడికి ఆపరేషన్ చేసి.. పెనైల్ స్కిన్‌పై కొంతమేర కట్ చేశారు. కాగా, ప్రస్తుతం బాధితుడి ఆరోగ్యం కుదుటపడుతోందని డాక్టర్లు చెప్పారు.

ముందే ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్....తెలియక టార్గెట్ చేసిన చైన్ స్నాచర్లు.. సీన్ కట్ చేస్తే... ?

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, మార్చి 18: ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా పేరున్న పోలీసును చైన్ స్నాచర్లు టార్గెట్ చేశారు. గన్ చూపించి ఆయన మెడలోని గోల్డ్ చైన్ తీసి ఇవ్వాలని బెదిరించారు. అలాగే గొలుసు లాక్కొని పారిపోయేందుకు ప్రయత్నించారు. అయితే ఆ పోలీస్ అధికారి ఎదురుదాడి చేసి ఆ ఇద్దరు దొంగలను పట్టుకున్నాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్‌కు చెందిన వినోద్ బడోలా ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా పేరుపొందారు. పలు ఎన్‌కౌంటర్లలో పాల్గొన్న ఆయన కేంద్ర హోంమంత్రి నుంచి ప్రత్యేక మెడల్ కూడా అందుకున్నారు. మార్షల్ ఆర్ట్స్‌లో కూడా ఆయనకు నైపుణ్యం ఉంది. కాగా, గత శనివారం సాయత్రం వినోద్ బడోలా చాణక్యపురిలోని నెహ్రూ పార్క్‌లో ఈవినింగ్ వాక్ చేస్తున్నారు. అయితే ఆయన ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ పోలీస్ అని తెలియని ఇద్దరు దుండగులు గన్‌తో బెదిరించారు. ఆయన మెడలోని బంగారు గొలుసు ఇవ్వాలని హెచ్చరించారు. అలాగే ఒక వ్యక్తి వినోద్ ముక్కుపై పంచ్ ఇచ్చాడు. దీంతో కిందపడిన ఆయనకు రక్తం కారింది. దొంగలు ఆ వెంటనే వినోద్ మెడలోని గొలుసు లాక్కున్నారు. అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. మరోవైపు తేరుకున్న పోలీస్ అధికారి వినోద్ వెంటనే ఎదురుదాడికి దిగాడు. గన్ ఉన్న దొంగను నిరాయుధుడ్ని చేసి పట్టుకున్నాడు. మరో దొంగ పారిపోగా స్థానిక పోలీసుల సహాయంతో వెతికి

చివరకు అతడ్ని కూడా పట్టుకున్నాడు. ఆ ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని గౌరవ్, పవన్ దేవ్‌గా గుర్తించారు. ఇద్దరిపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులున్నాయని పోలీస్ అధికారి వెల్లడించారు.

శక్తి వ్యాఖ్యలను ప్రధాని మోదీ వక్రీకరించారు : రాహుల్ గాంధీ

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మార్చి 18: తాను చేసిన శక్తి వ్యాఖ్యలను ప్రధాని నరేంద్ర మోదీ వక్రీకరించారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. శక్తి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ ప్రధాని మోదీ తనను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారని అన్నారు. తాను వాస్తవాలు మాట్లాడాననే విషయం ప్రధానికి తెలుసునని రాహుల్ పేర్కొన్నారు. తన వ్యాఖ్యలను ప్రధాని మోదీ వక్రీకరించారని రాహుల్ ఆరోపించారు. అంతకుముందు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన శక్తి వ్యాఖ్యలపై ప్రధాని మోదీ కౌంటర్ ఇచ్చారు. ఎవరైనా శక్తి వినాశనాన్ని కోరుతారా అని ఆయన ప్రశ్నించారు. జగిత్యాలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత

నేలపై ఎవరైనా శక్తి వినాశనం గురించి మాట్లాడుతారా, మనం అందరం శక్తిని ఆరాధిస్తామా లేదా అని ఆయన అడిగారు. యావత్ భారత దేశం శక్తిమాతను ఆరాధిస్తుందన్నారు. చంద్రయాన్ విజయాన్ని కూడా శక్తిగా గుర్తించామని, ల్యాండర్ దిగిన ప్రదేశానికి శివశక్తి అని పేరు పెట్టినట్లు ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇక భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు సందర్భంగా ఆదివారం రాహుల్ మాట్లాడుతూ హిందూమతంలో శక్తి అన్న పదం ఉన్నదని, ఆ శక్తితో తాము పోరాడుతున్నామని, ఆ శక్తి ఏంటన్నదే ప్రశ్న అని, ఓ రాజు ఆత్మ ఈవీఎంలో ఉన్నదని, ఇది నిజం అని, ఈడీ, సీబీఐ, ఆదాయ పన్నుశాఖ లాంటి సంస్థలపైనే ఆ రాజు ఆత్మ ఉందని రాహుల్ విమర్శించారు.

దొంగతనం నెపంతో టీచర్ వేధింపులు...స్టూడెంట్ సూసైడ్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మార్చి 18: దొంగతనం నెపంతో ఓ టీచర్ విద్యార్థినిని వేధింపులకు గురి చేసింది. దీంతో వేధింపులు తాళలేక విద్యార్థినిని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన కర్ణాటకలోని భగల్‌కోట్‌లో వెలుగు చూసింది. భగల్‌కోట్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓ 14 ఏండ్ల విద్యార్థిని పదో తరగతి చదువుతోంది. ఆ బాలిక రూ. 2 వేలు దొంగిలించినట్లు టీచర్ జయశ్రీ మిశ్రికోటి వేధించింది. హెడ్‌మాస్టర్ కేహెచ్ ముజావర్ కూడా బాలికను నిందించాడు. హెడ్‌మాస్టర్, టీచర్ వేధింపులు భరించలేక విద్యార్థినిని సూసైడ్ చేసుకుంది. ఈ ఘటనపై మృతురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే దొంగతనం నెపంతో బాలిక బట్టలు విప్పించి, తనిఖీ చేసినట్లు తోటి విద్యార్థులు పేర్కొన్నారు. తనను స్కూల్ నుంచి బహిష్కరిస్తే అవమానంగా ఉంటుందని బాధితురాలు ఎనిమిదో తరగతి విద్యార్థిని వద్ద చెప్పినట్లు తెలిసింది. ఈ పరిణామాల మధ్య బాధిత బాలిక ఈ నెల 15న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

వైజాగ్‌లో కూడా అల్లు అర్జున్ బిజినెస్.. త్వరలోనే మొదలు..?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మార్చి 18: సినిమా సెలబ్రిటీలు సినిమాలతో పాటు బిజినెస్ లలో కూడా పెట్టుబడులు పెడతారని తెలిసిందే. ఇటీవల మన హీరోలు ముఖ్యంగా మల్టీప్లెక్స్ బిజినెస్ లలో దిగి సక్సెస్ అవుతున్నారు. మల్టీప్లెక్స్ థియేటర్స్ బిజినెస్ లో ఏషియన్ సినిమాస్ సంస్థతో కలిసి మన హీరోలు థియేటర్స్ మొదలుపెడుతున్నారు. ఆల్రెడీ హైదరాబాద్ లో మహేష్ బాబు మల్టీప్లెక్స్, అల్లు అర్జున్ సినిమాస్, విజయ్ దేవరకొండ మహబూబ్ నగర్ లో సినిమాస్.. పేర్లతో మల్టీప్లెక్స్ లు మొదలుపెట్టి దూసుకెళ్తున్నారు. ఈ మల్టీప్లెక్స్ లు సక్సెస్ గా నడుస్తున్నాయి. త్వరలో రవితేజ కూడా ఆర్ట్ సినిమాస్ అనే మల్టీప్లెక్స్ హైదరాబాద్ దిల్‌షుఖ్ నగర్ లో ప్రారంభించబోతున్నారు. అయితే అల్లు అర్జున్ తన ఏఏఏ సినిమాస్ బిజినెస్ ని వైజాగ్ లో కూడా మొదలుపెట్టబోతున్నారు. ఇటీవల పుష్ప సినిమా షూట్ కోసం బన్నీ వైజాగ్ కి వెళ్తే అక్కడ అభిమానులు భారీగా వచ్చి ర్యాలీ తీసుకెళ్లారు. వైజాగ్ లో కూడా సినిమా బిజినెస్ భారీగా నడుస్తుంది. త్వరలో వైజాగ్ లో ఇన్‌ఆర్బిట్ మాల్ రానుంది. ఈ మాల్ లో అల్లు అర్జున్ ఏషియన్ సినిమాస్ తో కలిసి ఏఏఏ సినిమాస్ ప్రారంభించబోతున్నారు అని తెలుస్తుంది. హైదరాబాద్ ఏఏఏ సినిమాస్ చూడటానికి చాలా లగ్జరీగా, క్లాసీ లుక్స్ తో, అల్లు అర్జున్ ఫొటోలతో చాలా బాగుంటుంది. అదే రేంజ్ లో వైజాగ్ లో కూడా ప్లాన్ చేస్తుండటంతో అక్కడి అభిమానులు సంతోషిస్తున్నారు. వైజాగ్ లో కూడా ఏఏఏ సినిమాస్ ఎప్పుడెప్పుడు ఓపెన్ అవుతుందా అని అక్కడ అభిమానులు ఎదురుచూస్తున్నారు.

చూసి ముర్వాలే

ఆంధ్ర అమ్మాయి.. అందాలు ఆరబోతతో రెచ్చగొడుతూ ..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మార్చి 18: గతంలో మాదిరిగా ఇప్పుడు సినిమాలు చేయకున్నా ప్రియాంక జవాల్కర్ సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్‌లో రెచ్చిపోతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ భామ కొన్ని బోల్డు ఫొటోలను షేర్ చేసి నెటిజన్లను రెచ్చగొడుతోంది..

బికినీలో బిగ్ బాస్ బ్యూటీ.. గ్లామర్ తెర తీసేసి మరీ ఘాటు ఫోజులు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మార్చి 18: బిగ్ బాస్ బ్యూటీ పూజా రామచంద్రన్ ఈ మధ్యన సోషల్ మీడియాలో యమా హాట్ షో చేస్తూ రెచ్చిపోతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ అమ్మడు అదిరిపోయే ఫొటోలను షేర్ చేసింది

వావ్...చాన్నాళ్లకు హాట్ ఫోజులతో దీప్తి సునైనా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మార్చి 18: యూట్యూబర్ దీప్తి సునైనా రెగ్యులర్ గా క్యూట్ ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. చాన్నాళ్లకు ఇలా మోడరన్ డ్రెస్ లో హాట్ ఫోజులని పోస్ట్ చేసింది.

పుష్ప 2 వాయిదా.. కల్కి ఆగష్టులో.. ఎన్నికల షెడ్యూల్‌తో రిలీజ్‌లు మారుతున్నాయా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మార్చి 18: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో వచ్చే రెండు నెలలు దేశమంతటా పాలిటికల్ హీట్ లో ఉండబోతుంది. ఈ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్స్ ని కూడా ఎలక్షన్ కమిషన్ రిలీజ్ చేసింది. ఇక ఈ షెడ్యూల్‌తో టాలీవుడ్ బడా మూవీల రిలీజ్‌లకు ఇబ్బంది ఎదురైంది. ఏపీ, తెలంగాణలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఈ డేట్ కి నాలుగు రోజుల ముందు ప్రభాస్ 'కల్కి 2898 ఏడి' రిలీజ్ ఉంది.ఎన్నికల సమయం కావడంతో ప్రజల్లో చాలామంది పార్టీల ప్రమోషన్స్ లో పాల్గొంటారు. ఆడియన్స్ థియేటర్స్ కి రావడం అన్నది పక్కన పెడితే.. కల్కి లాంటి పెద్ద సినిమాకి టికెట్ హైక్ తెచ్చుకోవడానికి కూడా అవకాశం ఉండదు. అలాగే పార్లమెంట్ ఎన్నికల వల్ల పాన్ ఇండియా మార్కెట్ కూడా వర్కౌట్ అవ్వదు. ఇలాంటి టైంలో కల్కి లాంటి భారీ బడ్జెట్ సినిమా రిలీజ్ చేస్తే నిర్మాతలు కచ్చితంగా నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. దీంతో కల్కి సినిమా రిలీజ్ డౌట్ అన్నట్లే తెలుస్తుంది. ఈ మూవీని వాయిదా వేయాల్సి వస్తే.. దగ్గరలో మరో సరైన డేట్ కూడా లేదు. కల్కి తరువాత రిలీజ్ అయ్యేందుకు పుష్ప 2, %హ+% వంటి సినిమాలు డేట్స్ లాక్ చేసుకున్నాయి. దేవర, గేమ్ ఛేంజర్ సినిమాలు కూడా లైనప్ లో సరైన డేట్స్ కోసం ఎదురు చూస్తున్నాయి. దీంతో ఒకవేళ కల్కి వాయిదా పడితే.. మళ్ళీ ఈ ఏడాది చివరిలోనే రిలీజ్ డేట్ చూసుకోవాల్సి ఉంటుంది. అలా కాకుండా కల్కి కోసం పుష్ప 2, %హ+% వంటి సినిమాలు వెనక్కి తగ్గి ఛాన్స్ ఇస్తే.. ఆ డేట్ కి కల్కి రావొచ్చు. ఈక్రమంలోనే పుష్ప 2 ఆగష్టు 15 నుంచి వాయిదా పడబోతుందని, ఆ డేట్ ని కల్కి కోసం త్యాగం చేయబోతోందని టాక్ వినిపిస్తుంది. మరి ఈ వార్తల్లో నిజమెంత ఉందో తెలియదు గానీ, అల్లు ఫ్యాన్స్ కి మాత్రం కంగారు పట్టుకుంది. కాగా పుష్ప 1 డిసెంబర్ నెలలోనే రిలీజ్ అయ్యి బ్లాక్ బస్టర్ ని అందుకుంది. మరి పార్టు 2ని అలాగే విడుదల చేస్తారేమో చూడాలి.

ఓటీటీలో కూడా సరికొత్త రికార్డ్ సెట్ చేసిన 'హనుమాన్'.. కేవలం 11 గంటల్లోనే..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మార్చి 18: తేజసజ్జ , ప్రశాంత్ వర్మ కాంబోలో వచ్చిన 'హనుమాన్' సినిమా సంక్రాంతికి స్టార్ హీరోల సినిమాలతో పాటలు రిలీజయి భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. హనుమాన్ సినిమా ఏకంగా 300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేయడమే కాక 50 రోజులు 150 సెంటర్స్ లో ఆడి ఈ రోజుల్లో సరికొత్త రికార్డ్ సెట్ చేసింది.

సంక్రాంతి సినిమాలన్నీ నెల రోజులకే ఓటీటీలోకి వస్తే హనుమాన్ థియేటర్స్ ఆడుతుండటంతో ఓటీటీలోకి రావడానికి రెండు నెలల సమయం తీసుకుంది. ఇటీవల మొదట హిందీలో జియో సినిమాస్ ఓటీటీలో హనుమాన్ స్ట్రీమింగ్ అవ్వగా, తెలుగులో నిన్న మార్చ్ 17 ఉదయం నుంచి స్ట్రీమింగ్ అవుతుంది. దీంతో థియేటర్స్ లో మిస్ అయిన తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న హనుమాన్ జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుండటంతో అందరూ ఒకేసారి సినిమాని చూస్తున్నారు. దీంతో హనుమాన్ సినిమా ఓటీటీలో కూడా సరికొత్త రికార్డ్ సెట్ చేసింది. హనుమాన్ స్ట్రీమింగ్ మొదలైన 11 గంటల్లోనే 102 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ ని దాటేసింది. అంతేకాక జీ5 ఓటీటీలో వరల్డ్ వైడ్ ట్రెండ్ అవుతుంది హనుమాన్ సినిమా. ఈ విషయాన్ని మూవీ యూనిట్ అధికారికంగా ప్రకటించింది. 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ రావడం, అది కూడా కేవలం 11 గంటల్లోనే అంటే మాములు విషయం కాదు. ఓటీటీలోకి వచ్చిన మొదటి రోజే హనుమాన్ ఈ రికార్డ్ సెట్ చేసింది. ముందు ముందు ఇంకెన్ని రికార్డులు సెట్ చేస్తుందో చూడాలి. ఓటీటీలో కూడా హనుమాన్ మంచి విజయం సాధిస్తుండటంతో చిత్రయూనిట్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

హాలీవుడ్ హీరోయిన్స్ లుక్స్‌లో... రాశీ ఖన్నా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మార్చి 18: హీరోయిన్ రాశీఖన్నా తాజాగా ఓ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా హాలీవుడ్ హీరోయిన్స్ కనిపించేలా రెడీ అయి పాల్గొంది. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ హాలీవుడ్ లుక్స్ అని పోస్ట్ చేసింది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838